RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 345 పేజీలు - 08 మంగళవారం 04 నవంబర్ 2025

## పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

**- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ**

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబరు 3:** పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# దూసుకొచ్చిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్ -ప్రమాదంలో 20 మంది మృతి**

**పులువురికి తీవ్ర గాయాలు**

**క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు**

**మృతుల సంఖ్య పెరిగే అవకాశం**



**తొలి అక్షరం/రంగారెడ్డి,నవంబర్ 03:** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళు న్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమా దంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రం గా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 మిగతా2లో...



## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడవు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

**తొలి అక్షరం/నాగర్‌కర్నూల్,నవంబర్3:** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని మిగతా2లో...

## పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

**కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ**

**జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి**

**రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే**

**బోరబండ రోడ్‌షోలో కెటిఆర్ విమర్శ**




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబరు3:** పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్లు మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. మిగతా2లో...



## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

**- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం**

**తొలి అక్షరం/రంగారెడ్డి, నవంబర్ 03:** చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి మిగతా2లో...

## కోదండరామ్‌తో మంత్రుల భేటీ

**- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు**




**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబరు 3:** జూబ్లీ హిల్స్ బైపోల్‌లో కాంగ్రెస్‌కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా మిగతా2లో...

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

**మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 03:** తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

## శీతాకాలం అతిథులకు పులికాట్ ఆహ్వానం

- **ఫ్లెమింగో పక్షుల రాకపై పవన్ పోస్ట్**
- **ఫ్లెమింగోల రక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశం**



**తొలి అక్షరం/అమరావతి,నవంబర్ 03:** పులికాట్ సరస్సుకు శీతాకాలం అతిథుల రాక మొదలైందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. సైబీరియన్ పక్షుల రాకపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందించారు. పులికాట్ సరస్సుకు సైబీరియన్ పక్షులు వస్తున్నాయని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న సైబీరియన్ పక్షులు, ఫ్లెమింగోలు అందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు మన పులికాట్ పరిసరాల్లో ఉంటాయని తెలిపారు. అందుకే ప్రతి ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట ఘనంగా వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పండుగకు రాష్ట్రం నలుమూలల నుంచి ఏడు నుంచి ఎనిమిది లక్షల మంది పక్షి ప్రేమికులు హాజరవడం ఫ్లెమింగోలతో ఉన్న అనుబంధానికి నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఫ్లెమింగోలు జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో మిగతా2లో...

## చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం



**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబరు3:** చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవు తుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్తును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు మిగతా2లో...

# దూసుకొచ్చిన మృత్యువు

(మొదటి పేజీ తరువాయి)

నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# సైబర్ నేరాల పట్ల సుప్రీంకోర్టు ఆందోళన

## బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం దారుణం

## డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 03:** డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్



లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడవ్వు

(మొదటి పేజీ తరువాయి)

హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్-ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷-ల్లైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు. తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఈ మాటలు చెప్పారని చెప్పారు. మరో ఎమ్మెల్యే వంద కోట్లు కావాలంటూ ప్రపంచ బ్యాంక్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారని తెలిపారు. అక్కడ చేయని అభివృద్ధి.. జూబ్లీహిల్స్ ఎలా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎంపై కేటీఆర్ మండిపడ్డారు. నోటిఫికేషన్‌లు లేవు కానీ.. లూటి ఫికేషన్ మాత్రం చేస్తున్నారుని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# శీతాకాలం అతిథులకు పులికాట్ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు... ఏపీ ఆతిథ్యం నచ్చిందో ఏమో ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయని అన్నారు. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా ఎకో టూరిజాన్ని విస్తరించే పక్రియలో భాగంగా ఫోటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మొంథా తుఫానుకు ముందు నుంచే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని పవన్ అన్నారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా అటవీ శాఖ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టామన్నారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశర చేశామని తెలిపారు. పులికాట్‌ను ఫ్లెమింగోల శాశ్వత నివాస స్థావరంగా మార్చేందుకు అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకుంటున్నామంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వింగ్డ్ గెస్ట్స్ ఆఫ్ ఏపీ అని హ్యాష్ ట్యాగ్‌తో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

# కోదండరామ్‌తో మంత్రుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.


# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎలాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

# దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

**● తేమ పేరుతో మోసం చేస్తున్నారు ● జిల్లా పర్యటనలో కవిత విమర్శలు**



**తొలి అక్షరం/ఆదిలాబాద్,నవంబర్3:** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు.మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయ కులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# స్కూల్ పిల్లలకి తన సొంత డబ్బులతో షూస్ పంపిణీ కార్యక్రమం

**షూస్ లేకుండా నడిచే పిల్లలను చూసి చలించిన సీఐ రాజకుమార్ గౌడ్**

**130 మంది స్కూల్ విద్యార్థులకు సొంత ఖర్చులతో షూస్ వితరణ**


**కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థుల తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు**



**తొలి అక్షరం/మరిపెడ నవంబర్ 3:** పోలీస్ లు లాఠీలకు పని చెప్తూ దోషుల పట్ల కఠినంగా ఉండటమే కాదు..పేదరికాన్ని చూసి చలించే హృదయాన్ని కలిగి ఉంటారని నిరూపించారు మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ మరిపెడ మండలం సీతారాం పురం పాఠశాలలో చదివే విద్యార్థులు రోజు షూస్ లేకుండా కాలి పాదాలతో పాఠశాలకు వెళ్తున్నారని సమాచారం అందుకున్న మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ వెంటనే పాఠశాలకు చేరుకున్నారు.పేదరికంలో ఉన్న పిల్లలను చూసి చలించిన సీఐ సాబ్ 130 విద్యార్థులకు షూస్ తెప్పించి ఇచ్చి పిల్లల కళ్లలో ఆనందం చూశారు పాఠశాలకు చేరుకొని పిల్లల పరిస్థితిని విని షూస్ వితరణ చేసిన సీఐకిఉపాధ్యాయులు విద్యార్థులు,తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు

# హరీష్‌రావు తండ్రి సత్యనారాయణరావుకి ఘన నివాళి

**నెల్లికుదురు మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు యువనేత కారం ప్రశాంత్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 3:** తెలంగాణ తొలి నీటిపారుదల శాఖ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణరావుఇటీవల పరమపదించగా, ఆయన స్మృతికి ఘన నివాళి అర్పించారు బీఆర్ఎస్ పార్టీ యువనేత, నెల్లికుదురు మండల ఉపాధ్యక్షుడు కారం ప్రశాంత్.హైదరాబాద్‌లోని హరీష్‌రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం కారం ప్రశాంత్ మాట్లాడుతూ %-% "తెలంగాణ ఆత్మకు ఊపిరి పోసిన నాయకుడు హరీష్‌రావు ని మలచిన మహనీయుడు సత్యనారాయణరావు గారు. ఆయన క్రమశిక్షణ, ప్రజాసేవా తపన, త్యాగం ప్రతి ఒక్కరికీ ప్రేరణ. ఇలాంటి మహనీయుల పుణ్యస్మృతులు ఎప్పటికీ చిరస్మరణీయాలు" అని పేర్కొన్నారు.సత్యనారాయణరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రజల సేవ చేయడం తమ ధ్యేయమని కారం ప్రశాంత్ తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- **బిసి జేఏసీ మండల చైర్మన్ బత్తిని శివశంకర్ గౌడ్**
- **తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేత**



**తొలి అక్షరం/గణపురం:** బీసీలకు 42% బీసీ రిజర్వేషన్ కల్పించాలని బీసీ రిజర్వేషన్ ని తొమ్మిదవ షెడ్యూల్లో రాజ్యాంగబద్ధంగా పొందుపరిస్తేనే విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో సంపూర్ణ న్యాయం జరుగుతుందని బీసీ జేఏసీ మండల చైర్మన్ బత్తిని శివ శంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీసీ జేఏసీ మండల చైర్మన్ బత్తిని శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లాకు కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ డిఎస్పి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి బీసీ జెఎసి వర్కింగ్ చైర్మన్ పెంచల రవీందర్ పటేల్ మండల నాయకుడు దూడపాక దుర్గయ్య మండల కో కన్వీనర్ కందుకూరి బ్రహ్మాచారి మార్క కుమార్ చెల్పూరు మాజీ ఎంపీటీసీ భైరగాని తిరుపతి డి.ఎస్.పి మండల అధ్యక్షులు కుర్రి స్వామినాథన్ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు ఎండి సైదులు భాష వల్లాది రఘుపతి ఎస్ కే యాకూబ్ ఎస్.కె మైను ఎండి బాబా ఎండి లాలు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను మునిగిన వరి పంటల పరిశీలన

**బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించిన నేతలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** భారతీయ జనతా పార్టీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆత్మకూరు(ఎం) మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు మునిగిన వరి పంటను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు భరోసా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ధాన్యం పత్తి కొనుగోలుకు సిద్ధంగా ఉంది. మధ్యవర్తిత్వం చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేతకావడం లేదు అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ భీమను తెలంగాణలో అమలు చేయక రైతులను గత ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది.తక్షణమే ఫసల్ బీమా అమలు చేయాలి. నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 40,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలి.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య,జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శులు చందా మహేందర్ గుప్తా,కాదురి అచ్చయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి,సూరి,శ్రీనివాస్ గౌడ్,బొట్టు అబ్బయ్య,సోమ నరసయ్య,బొట్టు కృష్ణ,బొబ్బలి ఇంద్రారెడ్డి,మల్లారెడ్డి,దయ్యాల కుమారస్వామి,మండల ప్రధాన కార్యదర్శి రేగటి మచ్చగిరి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ,కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు అంబోజు అంజయ్య,బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్ ,ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడిసాగర్, భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య,అబ్బూరి వీరస్వామి, నర్రాముల లింగయ్య,లోడి బద్రి, బిజెపి నాయకులు బూడిది నరసింహ,గడ్డం స్వామి,నాతి బిక్షపతి,గాడి పెల్లి ఉదయ్ కుమార్,పరకాల రాంబాబు, గజ్జెలి మధు,మద్దెల బాల నర్సయ్య,బబ్బూరి శివలింగం గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్,బండారు సాయి, బొజ్జ పవన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్ వ్యాఖ్యతో నెల్లికుదురులో బీసీ వర్గాల్లో చర్చ

**42% బీసీ రిజర్వేషన్‌పై ఎమ్మెల్యే మాటలో అంతర్యం?**

**'పాత పద్ధతిలోనే' ఎన్నికలు: వారం రోజులుగా గుసగుస... ఇప్పుడైతే బహిరంగ చర్చ!**

**నవంబర్ మొదటి వారంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందా?**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 3:** నెల్లికుదురు మండలంలో, గత నెల 27వ తారీఖున రైతు వేదికలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమం ముగిసినా, స్థానిక రాజకీయ ప్రకంపనలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ప్రకంపనలకు కారణం, స్వయంగా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆ రోజు పలికిన ఒకే ఒక్క వాక్యం.ఆ రోజు, రైతులకు చెక్కులు అందజేసిన అనంతరం, ఎమ్మెల్యే మురళి నాయక్ స్థానిక ఎన్నికల భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు "ఇంకొక 15-20 రోజుల్లో స్థానిక ఎలక్షన్ల కొత్త నోటిఫికేషన్ రాబోతుంది. అది కూడా పాత పద్ధతిలోనే ఎలక్షన్లకు పోతే, అది ఏంటో విధి విధానాన్ని తొందర్లోనే తెలియజేస్తారు. నాకు తెలిసి నవంబర్ మొదటి వారంలో మన ఎలక్షన్ల ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. మొదటి విడతగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎలక్షన్లు ఆ తర్వాత సర్పంచ్ ఎలక్షన్లు. ప్రతి గ్రామంలో సర్పంచ్‌లను గెలిపించుకునే బాధ్యత మనది" అని ఆయన అన్నారు.**'పాత పద్ధతి'పై బీసీల ఆందోళన**ఎమ్మెల్యే మురళి నాయక్ చేసిన ఈ వ్యాఖ్యల్లో, ఎన్నికల షెడ్యూల్ వివరాల కంటే, "పాత పద్ధతిలోనే" అన్న మాటే స్థానికంగా పెద్ద చర్చకు దారితీసింది. ఆ రోజు హడావుడిలో ఆ మాట అంతగా వినిపించకపోయినా, అప్పటినుంచి (అక్టోబర్ 27 నుండి) ఈ అంశంపై గుసగుసలు మొదలయ్యాయి. ఇప్పుడు, ఇంకొక పదిహేను రోజుల్లో నోటిఫికేషన్ రాబోతుందనే సమాచారంతో ఈ చర్చ బహిరంగంగా తీవ్రరూపం దాల్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుపై హైకోర్టు స్టే కొనసాగుతున్న తరుణంలో, ఒక ఎమ్మెల్యే ఈ విధంగా మాట్లాడటంపై బీసీ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. "42 శాతం బీసీ రిజర్వేషన్ అన్న మాట. దాని పరిస్థితి ఏంటి?" %-% అని ప్రశ్నిస్తూ, ఎమ్మెల్యే మురళి నాయక్, రిజర్వేషన్ల హామీ అమలు కావడం లేదని చెప్పకుండా చెబుతున్నారా? అనే కోణంలో మండలంలో లోతైన రాజకీయ విశ్లేషణ జరుగుతోంది.మొత్తానికి, ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడిన ఈ వాక్యాలు, స్థానిక ఎన్నికల హడావుడికి ముందే నెల్లికుదురు మండల రాజకీయాల వేడిని పెంచి, బీసీ రిజర్వేషన్ల అంశాన్ని హాట్ టాపిక్‌గా మారింది.

# కోటగుళ్లలో ఘనంగా కార్తిక సోమవార పూజలు

**రుద్రాభిషేకంలో పాల్గొన్న భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు**


**స్వామివారికి పట్టు వస్త్రాలను అందజేసిన భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ గౌడ్**

**రెండవ సోమవారం ఆలయంలో భక్తుల సందడి**

**దీప దానాలు చేసి పూజలు నిర్వహించిన మహిళలు**








**తొలిఅక్షరం:గణపురం:03:** కార్తీక మాసోత్సవాల్లో భాగంగా రెండవ సోమవారం ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఘనంగా స్వామి వారికి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు విజయ దంపతులు భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు కార్తీక మాసం సందర్భంగా భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్ లక్ష్మీ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందజేశారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు సోమవారం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని దీప దానాలు చేశారు నాగేంద్రుని వద్ద ఉసిరి మారేడు మేడి తెల్లజిల్లేడు రావి చెట్ల వద్ద ఉసిరికాయలతో దీపాలను వెలిగించారు పూజా కార్యక్రమాలు అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు

# సమస్యల పరిష్కారానికి సహకరిస్తా ...



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3:** సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ హామీ ఇచ్చినట్లు క్రైస్తవ సంఘాల నాయకులు తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ను క్రైస్తవ సంఘాల కాపర్లు, నాయకులు MDPLF ఆధ్వర్యంలో కలసి క్రైస్తవుల సమస్యల పై వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పిల్లి కుమారస్వామి, లే లీడర్స్ అధ్యక్షులు నర్రా శ్రావణ్ లు మాట్లాడుతూ స్థానికంగా అనేక చర్చిలలో ఆరాధనలు జరుగుతున్నాయి క్రైస్తవ్యంను ఆచరించే కుటుంబాలలో ఎవరైనా నిద్రిస్తే క్రైస్తవుల ఆచార ప్రకారం భూస్థాపిత కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి క్రైస్తవ సమాజం కొరకు గతంలో ప్రభుత్వం స్థలం కేటాయించింది, కొంత కాలంగా క్రైస్తవులు ఎవరైనా చనిపోతే ఆ యొక్క సమాధుల స్థలంలో భూస్థాపిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సమాధుల స్థలం దగ్గర వెళ్లడానికి సరైన మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాధుల స్థలం దగ్గర వెళ్లడానికి తక్షణమే రోడు నిర్మాణం నిర్మాణం చేయాలని కోరారు.క్రైస్తవులు కార్యక్రమాలు చేసుకోవటానికి కమ్యూనిటీ హాల్ కొరకు గతంలో ప్రభుత్వం స్థలం కేటాయించిందని, ఇంత వరకు హద్దులు ఏర్పాటుచేసి క్రైస్తవ సమాజానికి అందచేయలేదని అట్టి భూమిని క్రైస్తవ సమాజానకి ఇవ్వగలరని కోరారు. ఇట్టి సమస్యలపై స్థానిక శాసన సభ్యులు సానుకూలంగా స్పందించి క్రైస్తవ సమాజం పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సానుకూలంగానే ఉంటుందని అన్ని మతాలను గౌరవించినట్టు క్రైస్తవ మతాన్ని కూడా గౌరవిస్తుందని త్వరలోనే మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. శాసనసభ్యులను కలిసిన వారిలో MDPLF ఫౌండర్ చైర్మన్ మల్లెపాక తిమోతి,పాస్టర్ సంపత్,పాస్టర్ మోతీలాల్,పాస్టర్ మంగీలాల్,పాస్టర్ రమేష్,పాస్టర్ వినోద్ , పాస్టర్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదల్ల యాదవ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 3:** నెల్లికుదురు మండల కేంద్రంలోని పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన బంధారపు ఉపేందర్ గారికి రూ.1,00,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కును మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదల్ల యాదవ రెడ్డి అందజేశారు.తదనంతరం బంధారపు ఉపేందర్ గారు మాట్లాడుతూ, ఈ సహాయానికి సహకరించిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మాజీ జెడ్పిటిసి హెచ్. వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ గార్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరుమండ్ల జగన్ బాబు, బంధారపు వేణు, గుగులోత్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**తొలిఅక్షరం:గణపురం 03:** పరశురాంపల్లిగ్రామపంచాయతీ గ్రామపంచాయతీ పరిధిలో చిన్నబోయిన దేవేందర్ శిరీష గార్ల ఏకైక పుత్రిక ఐరేంద్రి మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న బిఅరెస్ మండల పార్టీ ప్రసిడెంట్ మోతేకర్ణాకర్ రెడ్డి మోతే మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలు సాని లక్ష్మీ నరసింహారావు నాయకులు ఉడుత సాంబయ్య చెన్నబోయిన రాజు ఉడుత ప్రసాద్ ఇట్ట బోయిన బాలరాజు శ్రీరాముల పవన్ పాల్గొన్నారు

# చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

**21 మంది ప్రయాణికులు మృతి చెందిన అత్యంత బాధాకరం**


**వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా**

**టిఆర్ఎస్ పార్టీ నాయకులు జెట్ట రమేష్**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 03:** చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరమని టిఆర్ఎస్ పార్టీ నాయకులు జెట్ట రమేష్ పేర్కొన్నారు. బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# అరుణాచలేశ్వరుని ప్రదక్షిణలు గ్రామ ప్రజల కోసం చేసిన ఎల్లు విజయ్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 3:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామానికి చెందినఎల్లు గోపయ్య ఫౌండేషన్ అధినేత ఎల్లు విజయ్ రెడ్డి ఇటీవల పవిత్ర క్షేత్రమైన అరుణాచలంలో ఘనంగా గిరి ప్రదక్షిణలు నిర్వహించారు. భక్తి, శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న విజయ్ రెడ్డి, సీతారాంపురం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని, రైతుల పంటలు పుష్కలంగా పండాలని దేవుని దయ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – "మన ఊరి ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, పంటలు బాగా పండాలని, ఎవరి ఇళ్లలోనూ కష్టాలు చేరవద్దు. ఎల్లు గోపయ్య ఫౌండేషన్ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ముందుంటుంది. ఇది దేవుని కృపతో, ప్రజల ఆశీర్వాదాలతోనే సాధ్యమవుతోంది" అని తెలిపారు.

# చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన దురదృష్టకరం

**కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉంటుంది.**

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** మీర్జాగూడ వద్ద రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదంలో ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకర మని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ... వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతనాను అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెట్ట మహేందర్ తెలిపారు. బస్సు ను టిప్పర్ ఢీకొనడంతో టిప్పర్ లో ఉన్న కంకర పడి 21 మంది ప్రయాణికులు ప్రాణాలు పోవడం తీవ్రంగా కలిచివేసిందని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలానే మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గుండ్లపల్లి మినీ బ్యాంకు సేవా కేంద్రంలో మొక్క నాటిన వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య



**తొలిఅక్షరం/నెక్కొండ నవంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామం మినీ బ్యాంకు సేవ కేంద్రం వద్ద మొక్క నాటడం జరిగింది అదేవిధంగా కొన్ని సంవత్సరాల క్రితం నుండి వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నాటిన మొక్కలు మహా వృక్షాలు అయినాయి. గాలి, నీడ మంచి వాతావరణం అందించివి. కానీ తుఫాన్ కారణంగా వేర్లతో సహా పెద్ద చెట్టు కూలిపోవడం జరిగింది.మినీ బ్యాంకు బోళ్ల రాజలింగం చే వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మినీ బ్యాంక్ వద్ద కానుగ మొక్కలు నాటించడం జరిగింది. ఈ నాటిన మొక్కలు సంరక్షించి పోషించే బాధ్యత మన అందరిపై ఉంద న్నారు. .మినీ బ్యాంక్ రాజలింగం వన ప్రేమికుడు సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తగా ఏర్పాటు చేసే వైన్సులను మెయిన్ రోడ్లకు దూరంగా ఏర్పాటు చేయాలి

**- ప్రజావాణిలో కలెక్టరుకీ వినతిపత్రం అందచేసిన ఎమ్మార్పీఎస్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి వినతి పత్రం అందచేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా మరియు వివిధ మండలల్లో 82 వైన్ షాపులకు టెండర్లు ఇవ్వడం జరిగింది. టెండర్లో కొంతమంది పాల్గొని స్వాధీనం చేసుకున్నారు.కావున కొత్తగా వైన్ షాపులను స్వాధీనం చేసుకున్న వారికి విజ్ఞప్తి చేయాలని కలెక్టరుకీ వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది. జిల్లా కేంద్రంలో మరియు వివిధ మండలాలలో వైన్ షాపులు మెయిన్ రోడ్డుకు ఉండడం వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి.వచ్చే పోయే వాహనాలకు వైన్ షాపుల దగ్గర ఇబ్బంది కలుగుతున్నాయి. యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు పోతున్నాయి.కావున మెయిన్ రోడ్డుకు కిలోమీటర్ దూరంలో వైన్ షాపులు పెట్టాలని కలెక్టరుకీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహకార దర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ మాదిగ, ముత్యాల చందు మాదిగ,నగేష్ మాదిగ,పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

**● నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తొలిఅక్షరం/నెక్కొండ నవంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా నెక్కొండ గ్రామపంచాయతీ పరిధిలోని ఈదునూరిరవి గారి డీలర్ షాప్ నందు నిత్యవసర బియ్యం సంచులను పంపిణీ చేసిన మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చేన్నకేశవులు,సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కందిక చెన్న కేశవులు, రామాలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ డైరెక్టర్ బొమ్మరబోయిన రమేష్ యాదవ్,ఎర్ర బెల్లి సంపత్ రావు,జనగాం సాయిలు, సాంబరాజు, సన్న బియ్యం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

- మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి
- 21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం
- వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా
- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరమని గౌరవ ఉమ్మడి మహబూబ్ నగర్ మ్మెల్సీ నగర్ కుంట నవీనరెడ్డి గారు పేర్కొన్నారు బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రమాదకరంగా స్కూల్ విద్యార్థుల ఆటో ప్రయాణం

**● అభం శుభం తెలియని చిన్నారుల ప్రాణాలతో చెలగాటం**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 03:** షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ ప్యాలెస్ సమీపంలో పరిమితికి మించి విద్యార్థులను కూర్చోపెట్టుకొని ప్రయాణిస్తున్న ఆటో దృశ్యం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం పాఠశాల సమయాల్లో చిన్నారులతో నిండిన ఆటోలు పట్టణ రోడ్లపై దూసుకుపోతున్నాయి. ఒక్క ఆటోలో 15%-%20 మంది విద్యార్థులను కూర్చోబెట్టి తీసుకెళ్తున్న పరిస్థితి చోటుచేసుకుంటోంది.ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థుల భద్రత పట్ల కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చని ప్రజలు హెచ్చరిస్తున్నారు.జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల రవాణా భద్రత ను పరిరక్షించేందుకు ట్రాఫిక్ పోలీసులు, ఆర్‌టిఓ అధికారులు పర్యవేక్షణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు .విద్యార్థుల సురక్షిత రవాణా కోసం నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, స్కూల్ ఆటో డ్రైవర్లను క్రమబద్ధీకరించాలని, బేసిక్ భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. చిన్నారుల భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒక్కరి నిర్లక్ష్యం...అనేక ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

# గుంతల రోడ్డుతో వాహనదారులకు తప్పని తిప్పలు

**● చటాన్ పల్లి పరిధిలోని పెట్రోల్ బంక్ సమీపంలో మరో భారీ గుంత**

**● మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి**





**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 03:** షాద్‌నగర్ మున్సిపాలిటీలోని చటాన్‌పల్లి బ్రిడ్జి సమీపంలో ఏర్పడిన గుంతలతో తీవ్ర స్థాయిలో వాహనదారులు , ప్రజలు ఇక్కట్లు పడుతుండగా... దానికి సమీపంలో పెట్రోల్ బంక్ సమీపంలో సమీపంలోని ప్రధాన రహదారిపై ఇరువైపులా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా గుంతలు తవ్వి, వాటిని పూడ్చడం మరచిపోయారు. దీంతో భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి.ప్రజా రవాణా భద్రతను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నారు. ప్రజా భద్రతను గాలికి వదిలేసి , ఎవరికీ తోచినట్లు తవ్వకాలు జరపడం వాహనదారుల ప్రాణాలను పణంగా పెడుతోంది. కాంట్రాక్టర్లు నూతనంగా నిర్మించిన రహదారులను కూడా విచ్చలవిడిగా తవ్వి, పనులు పూర్తయిన తర్వాత పునరుద్ధరణకు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. ఫలితంగా, బైక్ రైడర్లు, వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణిపై స్థానికులు మండిపడుతున్నారు.కాంట్రాక్టర్లు తమ పనులు ముగిసిన వెంటనే గుంతలను పూడ్చి, రోడ్లను సురక్షితంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి, ఈ ప్రమాదకర గుంతలను పూడ్చి, రహదారి భద్రతను నిర్ధారించాలని కోరుతున్నారు. ఈ నిర్లక్ష్య తవ్వకాలు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో పెను ప్రమాదాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భారీ స్థాయిలో ఏర్పడిన గుంతలను మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

# పాదయాత్రని జయప్రదం చేయండి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3:** పాదయాత్రను జయప్రదం చేయాలని కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రం లోని డిపిఆర్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూభారత ఉక్కు మనిషిసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 ఒక జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తరఫున కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత ద్వారా అక్టోబర్ 6వ తేదీన సర్దార్ ఏ150 ఐక్యత మార్చి పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. భారతదేశం యొక్క ఖ్యాతిని చాటి చెప్పడం మన ప్రజాస్వామ్య అంశాలని పరిపుష్టం చేయడంతో పాటుగా దేశం కోసం పాటుపడిన త్యాగధనులను స్మరించుకుంటూ యువతలో ఐక్యత భావాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపదిద్దుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం ఆలోచనను అనుసరించి రూపొందిన ఈ కార్యక్రమంలో కీలకమైన ప్రతి ఒక్కరిని యువత నుంచి వయో వృద్ధుల వరకు అందరూ పాలుపంచుకునేలా చేయనుంది. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యాన్ని ముఖ్యంగా యువత ద్వారా స్పష్టంగా బలోపేతం చేస్తూ భారత జాతి నిర్మాణంలో శ్రమించిన జాతీయ నాయకులకి ఘన నివాళి అర్పించనుంది. ఐక్యత, దేశభక్తి, సామాజిక బాధ్యత లను దేశ యువతలో పెంపొందించ చేయడము లక్ష్యంగా చేపట్టిన ఈ దేశవ్యాప్త కార్యక్రమం లో భాగంగా భారతదేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన నేతల త్యాగాలను స్మరించుకోనున్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా యువత తమ దైనందిన , సామాజిక జీవితంలో ఏక్ భారత్ , ఆత్మ నిర్భర్ భారత్ వంటి అంశాలను భాగం చేసుకునేలా ప్రోత్సాహం అందించనున్నారు. డిజిటల్ దశ లో ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమం గౌరవ కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మంత్రి డాక్టర్ మన్సుక్ మాండవియ చేతుల మీదుగా అక్టోబర్ ఆరవ తేదీన డిజిటల్ రూపంలో ప్రారంభమైంది. ఈ డిజిటల్ విధానంలో సోషల్ మీడియా వ్యాస రచన, సర్దార్ఏ150 యంగ్ లీడర్స్ ప్రోగ్రాం క్విజ్ కాంపిటీషన్స్ ఉండనున్నాయి. ప్రచార దశ సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ అనేది ఈ క్రింది దశల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్నారు.1.జిల్లాస్థాయి పాదయాత్రలు (అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు)అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అన్ని జిల్లాల్లో మూడు రోజులపాటు 8 నుంచి పది కిలోమీటర్ల ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా పాదయాత్రలు నిర్వహించనున్నారు.ముందస్తు కార్యక్రమాల్లో భాగంగా హెల్త్ క్యాంప్స్, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం పై ప్రసంగాలు డ్రగ్స్ రహిత భారత దేశం పై ప్రతిజ్ఞలు చేయనున్నారు.పాదయాత్రలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి లేదా విగ్రహానికి నివాళులర్పించడం ఆత్మ నిర్భరభారత్ ప్రతిజ్ఞ చేయటం ఏక భారత్ ఆత్మ నిర్వర్భారత్ వంటి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు మరియు సర్టిఫికెట్ల ప్రధానం ఉండనుంది.రాష్ట్రాల్లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని యువజన సర్వీసుల శాఖ మంత్రులు స్థానిక లోక్సభ మరియు రాజ్యసభ సభ్యులను కలుపుకొని జిల్లా అధికారులు, మై భారత్, Ncc అధికారుల సమన్వయంతో ఆయా జిల్లాల్లో మరియు పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఈ పాదయాత్రలను నిర్వహించి క్షేత్రస్థాయిలో ప్రజలచే బలమైన భాగస్వామ్యాన్ని కల్పించి శక్తివంతమైన నాయకత్వం రూపొందించేందుకు కృషి చేస్తారు.2. జాతీయ మార్చ్ (నవంబర్ 26 నుంచి డిసెంబర్ 6 2025) సర్దార్ పటేల్ పుట్టిన ప్రాంతమైన కరంసద్ నుంచి కివాడియాలో ఉన్న స్టాచూ ఆఫ్ యూనిటీ వరకు 150 కిలోమీటర్ల మార్చ్ కొనసాగనుంది. పాదయాత్ర జరిగే అన్ని ప్రాంతాల్లో మేరా యువభారత్, ఎన్ఎస్ఎస్ మరియు ఇతర యువ నాయకులతో ముందస్తు కార్యక్రమాలు మరియు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు.భారతదేశం యొక్క విశిష్ట సంస్కృతిని సర్దార్ పటేల్ జీవితం రూపంలో 150 పిట్ స్టాప్ ల ద్వారా తెలియజేయనున్నారు.గౌరవ కేంద్ర మంత్రితో 150 మంది యువ నాయకులు ఈ పాదయాత్రలో కలిసి నడవనున్నారు. ప్రతిరోజు సాయంత్రం సర్దార్ పటేల్ యొక్క జీవితం మరియు విజయాలని సర్దార్ గాథ పేరుతో సుప్రసిద్ధ స్కాలర్లు తెలియ జేయనున్నారు.అన్ని రకాలైన రిజిస్ట్రేషన్ మరియు కార్యక్రమాలు మై భారత్ పోర్టల్ https://mybharat.gov.in/pages/unity_marchద్వారా నిర్వహించబడతాయి.భారతదేశ వ్యాప్తంగా ఉన్న యువత ఈ కార్యక్రమాల్లో నమోదు చేసుకోవడానికి మరియు చారిత్రాత్మక అంశంలో భాగస్వామ్యం పంచుకోవడానికి ఆహ్వానించబడుతున్నారు. ఈ కార్యక్రమాన్ని మేరా యువభారత్ వరంగల్, కాకతీయ యూనివర్సిటీ, కె ఎన్ ఆర్ యు హెచ్ ఎస్ మరియు వివిధ విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి మేర యువ భారత్ ఉమ్మడి వరంగల్ జిల్లాలు డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, డీపీఆర్వో పి. రాజేంద్రప్రసాద్, క్రీడల అధికారి జ్యోతీ, ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్, పాదయాత్రకు భారత ప్రభుత్వం చే నామినేట్ చేయబడిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మహన్విత్ జన్మదిన వేడుకకు హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 3:** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుంకరి మధు కుమారుడు మహన్విత్ తొలి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ం చిన్నారులే దేశ భవిష్యత్తు, వారి ఆరోగ్యం, విద్యా అభివృద్ధి పట్ల ప్రతి కుటుంబం కృషి చేయాలని సూచించారు. వేడుకలో డైరెక్టర్ మద్దెల సమ్మయ్య, ఆవుల వెంకన్న, పోతరాజు శ్రీశైలం, కరోబర్ ఉప్పలయ్య, గొల్లపల్లి యాదగిరి, గాజుల సంజీవ, శీలం అశోక్, మాదారి ప్రశాంత్, పగిడిపెల్లి రాములు, వెంకన్న, కారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంపై దిగ్బ్రాంతి గురైన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ బస్సు ప్రమాదంపై మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దిగ్బ్రాంతి.బస్సు ప్రమాదం జరగడం తీవ్ర దిగ్భ్రాంతి గురి చేసింది.20 మంది కి పైగా ప్రాణాలు కోల్పోవడం, మరి కొంతమంది తీవ్రంగా గాయపడటం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా..క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా అని అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కొరకు లాలాయిగూడెం వాసుల మొర



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 03 :** నిరుపేదలమైన తమకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయలని ములుగు మండలం సర్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లాలాయిగూడెంకు చెందిన 21 మంది మహిళలు ఈ రోజు కలెక్టర్ టీ.ఎస్ దివాకరని కలిసి తమ దరఖాస్తు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా లాలాయిగూడెం మహిళా బృందం మాట్లాడుతూ, మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు మొత్తం సర్వాపురం వారికే ఇచ్చారని, నలభై కుటుంబాలు గల తమ లాలాయిగూడెం ప్రజలను అదికారులు విస్మరించారని అన్నారు. ఇడ్లు లేని నిరుపేదలమైన మాకు తదుపరి విడతలోనైనా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కలెక్టర్ ని, మంత్రి సీతక్కను వేడుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ దివాకర సానుకూలంగా స్పందించి మొదటి విడతలో ఐదు వేల ఇండ్లు మాత్రమే మంజూరు అయ్యాయని తదుపరి విడత సమయంలో లాలాయిగూడెం గ్రామస్తులు దరఖాస్తును తప్పక పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణి సమయానికి అందుకోలేక ఆవేదన చెందుతున్న తమను అర్ధం చేసుకుని కలెక్టర్ వద్దకు తమను తీసుకువెళ్లి సమస్యను వివరించి తమ గోడు వెళ్లబోసుకునే అవకాశం కల్పించిన ప్రియ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు కు లాలయిగూడెం మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం రోజున మొంత తుఫాన్ వలన నష్ట పోయిన బాధితులను పరామర్శించుటకు యాదాద్రి జిల్లాలోని ఆత్మకూరు(ఎం) మండలానికి వచ్చిన సందర్భంగా మోత్కూర్ మండలంలోని వివిధ సమస్యలపై మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో గుజ్జా సోమనర్సయ్య,తుమ్మల మురళిధర్ రెడ్డి,ఏనుగు జితేందర్ రెడ్డి,బీమిడీ తీర్మల్ రెడ్డిలతో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. మోత్కూర్ మండల సమస్యలు:(1)బునాదిగాని కాల్వను 2006 నుండి ఇప్పటివరకు ఏటీఎం లాగా ఉపయోగించుకుంటున్నారు తప్ప పూర్తి చేయట్లేదు కాలును వెంటనే పూర్తి చేయాలని.(2) మండలంలోని ధర్మకాంటలు తప్పుడు తూకాలతో రైతులు నిలువునా దోచుకుంటున్నారు. వెంటనే వాటిని క్వాలిటీ కంట్రోల్ అధికారులతో నెల నెల తనిఖీ చేపించి తప్పుడు తూకాలను శాశ్వతంగా సీజ్ చేపించాలి.(3) మండలోని ఐకేపీ సెంటర్లు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నానా విధాలుగా మోసం చేస్తున్నారు.(4)దత్తప్ప గూడెం గ్రామం నుండి ఎన్ హెచ్ 930 పి నేషనల్ హైవే నుండి ముష్పట్ల గ్రామం నుండి మోత్కూర్ టౌన్ వరకు డాంబర్ రోడ్డు పునర్నిర్మానం చేయాలి.(5) ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా పాలడుగు గ్రామం నుండి ఎర్రకాలువ దుపెల్లి గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్డు వేయించాలి.(6)పనక బండ గ్రామం నుండి ఖప్రాయిపల్లి వరకు బీటి రోడ్డు నిర్మించాలి అని వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థుల కోసం కంప్యూటర్ డెస్క్ టాప్‌లు

### హైదరాబాద్ ఇన్ఫోసిస్ సంస్థ ఔదార్యం

### చించోడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల కోసం అందజేత



**తొలి అక్షరం/ఫరూక్ నగర్, నవంబర్ 03:** ఒకవైపు ప్రభుత్వం.. మరోవైపు దాతలు విద్యార్థులకు అండగా ఉన్నారని, విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తు వైపు ఎదగాలని ఎంఈఓ మనోహర్ అన్నారు. ఫరూక్ నగర్ మండలం చించోడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు గెజిటెడ్ హెడ్మాస్టర్ రసూల్ ఆధ్వర్యంలో సంస్థ ద్వారా కంప్యూటర్ డెస్క్ టాప్ లను అందించారు. పాఠశాలలో కంప్యూటర్ తరగతులను నిర్వహించేందుకుగాను రూ. 2 లక్షల రూపాయల విలువైన మొత్తం 20 డెస్క్ టాప్ లు సంస్థ ఫైనాన్స్ మేనేజర్ వంశీకృష్ణ కులకర్ణి ఎంఈఓ ద్వారా వీటిని పాఠశాలకు అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బాలరాజు, యాదగిరి కంప్యూటర్ ల్యాబ్ నిర్వహణ కోసం రూ. 10,000 విరాళంగా ప్రకటించారు. ఏ ఏ పీ సి చైర్ పర్సన్ అనురాధ, ఎస్ఎంసి చైర్మన్ పి బాలరాజు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రదీప్ కుమార్ మహేందర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తూ....తూ మంత్రంగా కల్వర్టు నిర్మాణం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం దత్తప్పగూడెం గ్రామం నుండి దుపెల్లికి వెళ్లే దారిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మంజూరైన కల్వర్టు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తయినా కొనపంపు ఓటివాగుపై సిడిపి%ఉ%డిఎంఎఫ్టీ నిధులు పది లక్షల వ్యయంతో నిర్మించిన కల్వర్టు మరమ్మతులు ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఉండటం వల్ల కొద్ది రోజులకే కొట్టుకపోయి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదు.ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారం చేయాలని మోత్కూర్ బిజెపి మండల పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్,ఉపాధ్యక్షులు గుంటి సతీష్,ముక్కామల గణేష్, నాయిని ఉపేందర్,రైతులు వంగూరి కోరయ్య,ఏలుగు మచ్చగిరి,ఏలుగు మల్లయ్య, తదితరులు పాల్గొని డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలి: సిపిఎం డిమాండ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల వ్యాప్తంగా సొసైటీ,ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వానకాలం వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు తక్షణం చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాదె ఎల్లయ్య,సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లెల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని సందర్శించి అక్కడున్న రైతులతో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నా అనంతరం గాదె ఎల్లయ్య,శ్రీశైలంలు మాట్లాడుతూ తుక్కాపురం ఐకెపి సెంటర్లో గ్రామలకు సంబంధించిన రైతులు గత 25 రోజులుగా తాము పండించిన ధాన్యాన్ని తీసుకు వచ్చి ప్రభుత్వం కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేస్తామని నేటికి స్పష్టమైన తేదీని ప్రకటించక పోవడం చాలా దారుణమని విమర్శించారు.మండల వ్యాప్తంగా కాల్వలు,చెరువులు, బావులు,బోర్ల కింద నాటు పెట్టి కోతలు కోసి కోసిన వరి ధాన్యాన్ని ఆయా ఐకేపీ, సొసైటీ కేంద్రాలలో వరి ధాన్యము రాశులు పోసినా ప్రభుత్వము ఎందుకు కొనుగోలు చేస్తాలేదని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేసినారు.గత సంవత్సరం కూడా రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయకపోవడంతో ధాన్యాన్ని ఆయా కేంద్రాలలో నిల్వ చేసుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదురుకున్నారని అన్నారు.ఇప్పటికే మార్కెట్లలో వానకు తడుస్తూ వడ్లు మొలకెత్తి, నల్లగా మారి నానా ఇంబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ధాన్యం మార్కెట్లో నిల్వ చేసుకునేందుకు ఒకొక్క రైతు సుమారుగా 10 వేల రూపాయలకుపైగా పట్టాలకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని ప్రభుత్వమే వరి ధాన్యం నిల్వ కోసం పట్టాలు,వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రేపటిలోగా మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని గాదె ఎల్లయ్య శ్రీశైలంలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్లెల బీరయ్య,దయ్యాల నాగేష్, మేడబోయిన వెంకన్న, బరిసెట్టి మాధవి, కొంగిరి నిర్మల, దయ్యాల ప్రేమలత ,బత్తుల యాదగిరి ,శ్రీరామోజు గోవిందమ్మ, యాట శ్రీలత ,సంఘపాక యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## కత్తి చంద్రశేఖరప్ప జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

### బీసీ సేన నియోజకవర్గ అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప ఇంట్లో సత్యనారాయణ స్వామి రథంలో పాల్గొన్న నేతలు



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో కార్తీక మాసం పురస్కరించుకుని భాగ్య నగర్ కాలనీ లో తన నివాసంలో బీసీ సేన అధ్యక్షుడు కత్తి చంద్రశేఖరప్ప సత్యనా రాయణ స్వామి రథం నిర్వహించారు. జన్మదినం సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, సయ్యద్ ఖదీర్,మసూద్ ఖాన్, శంకర్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంజే యాదయ్య కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించిన కూనూరు సాయికుమార్ గౌడ్



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో గుంజే యాదయ్య ఆదివారం రోజు మరణించాడు ఆయన కుటుంబానికి ఆసరాగా అండగా ఉంటానని కునూరు సాయికుమార్ గౌడ్ అన్నాడు అనంతరం వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం ఇచ్చారు ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపూరి ఐలయ్య అంతటి మల్లేశం కునూరు రాజు కునురు మహేష్ కొక్కుల శంకర్ గుంజే ఆంజనేయులు గుంజే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి: ఏడీఈ కే .శ్రీకాంత్



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** విద్యుత్ వినియోగ దారులకు సమస్యలు లేకుండా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడీఈ కే .శ్రీకాంత్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ వినియోగ సామర్థ్యం పెంపు కోసం ఐఎస్ఐ ప్రమాణాలు కల్గిన పంపు సెట్లను, కేపాసీటర్లను వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ను పొదుపుగా వాడుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్ర మంలో ఏఈలు యం. కోటేశ్వర్ రావు, జె.నర్సింహ ఏఏఓ డి.మోతీరాం, సబ్ ఇంజనీర్లు పి.వేణుగోపాల్ రెడ్డి, వి . సందీప్ సిబ్బంది ఎండి. చాంద్, కె స్వాతి, మీర్జా అర్షద్ బే గ్, ఎండి అస్లామ్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ మండల నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఇచ్చిన ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రామన్నపేట మండల టిఆర్ఎస్ నాయకులు బోరబండ డివిజన్లోని 314 315 316 బూతుల్లో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ నీ గెలిపించాలని డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించినారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి. శ్రీనివాసులురైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు బొక్క మాధవరెడ్డి రామన్నపేట పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమ నాయకులు ఎస్కె చాంద్ నాయకులు కళ్లెం స్వామి కర్రె శ్రీను అమర్‌నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## రామన్నపేటలో విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** భారత క్రికెట్ చరిత్రలో చిరస్మరణీయ విజయం సాధించిన భారత మహిళ క్రికెట్ జట్టు ఆదివారం జరిగిన మహిళా వరల్డ్ కప్ ఫైనల్ లో ప్రత్యర్థి దక్షిణాఫ్రికాను చిత్తు చేసి చిరస్మరనీయ విజయం సాధించి వరల్డ్ కప్ 2025 దక్కించుకున్న సందర్భంగా భారత మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేస్తూ స్థానిక పట్టణ కేంద్రానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు విజయోత్సవ ర్యాలీను నిర్వహించారు.ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలకై కృషి చేసి ఉన్నత స్థానాలకు ఎదగడానికి భారత మహిళా జట్టును ఆదర్శంగా తీసుకోవాలని,ఆడపిల్లలు కూడా ఏ రంగాలలోనైనా రానించ గలరు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణవేణి పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ జేవిఎన్ఎస్ మణి, ప్రిన్సిపల్ బొడ్డు యాదగిరి గౌడ్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టి రేపాక గ్రామంలో స్వచ్ఛమైన నీరు రావటంలేదు

**- చర్మవ్యాధులు, ఎలర్జీసోకే అవకాశం ఉందటున్న గ్రామస్తులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం టి.రేపాక గ్రామ పంచాయతీలో గత వారం నుండి ట్యాంక్ నుండి సరఫరా అయ్యే నీరు ఏ మాత్రం స్వచమైన నీరు రావటం లేదని నీటి రంగు కూడ పూర్తి మురికిగా వస్తున్నవి దీని వల్ల పిల్లలకు, పెద్దలకు చర్మ వ్యాధులు,ఎలర్జీ సోకే అవకాశం ఉందని గ్రామ స్తులు ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరుతు న్నామని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## మాగంటి సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్లో 355,356, బూతులలోని బజారులో సోమవారం రోజు పూల షాపు, కిరాణా షాపులలో కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతమ్మని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షుడిగా గంగాధరి శ్రావణ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా ప్రింట్ మీడియా అధ్యక్షునిగా గంగాధరి శ్రావణ్ ఎన్నికయ్యారు.సోమవారం రోజున సీనియర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో స్థానిక వర్షి బైక్ బజార్ కార్యాలయంలో శాలువాతో సత్కరించారు.గంగాధరి శ్రవణ్ మాట్లాడుతూ ముందుగా జర్నలిస్టు దూడల సాగర్, పోతుగంటి సంపత్ కుమార్, గంగాధరి సుధీర్ కుమార్ మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మర సంఘం యొక్క సమస్యలను మీడియా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.

## స్కాలర్షిప్ రాక ప్రైవేట్ విద్యా వ్యవస్థ నిర్వీర్యం !



**తొలి అక్షరం/ములుగు నవంబర్ 03 :** ప్రైవేటు ఉన్నతవిద్య కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మూడేళ్లుగా స్కాలర్షిప్ ఇవ్వకపోవడంతో సంస్థలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని ప్రైవేట్ విద్యా సంస్థల ఫెడరేషన్ ప్రతినిధి పిచ్చిరెడ్డి అన్నారు. జిల్లాలో రూ.4 కోట్ల బకాయిలు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. నేటి నుంచి నిరవధిక బంద్ పాటిస్తున్నామని తెలిపారు. నష్టాలతో జిల్లాలో 13 కాలేజీలు శాశ్వతంగా మూతపడ్డాయని తెలిపారు

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు

**● మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్**

**తొలిఅక్షరం/నెక్కొండ నవంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణశాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకే జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని ,దీనిలో భాగంగా పాఠశాల విద్యార్థులకు సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని, నెక్కొండ ఎంఈఓ బి రవికుమార్ అన్నారు. చెకుముకి సైన్స్ సంబురాలు - 2025 గోడ పత్రికలను సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక బాధ్యులు, మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రవణ్ కుమార్,పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. సమాజంలో విజ్ఞాన శాస్త్ర ప్రచారం కోసం శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించడం అనే లక్ష్యంతో కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అని ఎంఈఓ కొనియాడారు.గత 36 సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, సైన్స్ లో ప్రావీణ్యతను పెంచడానికి ,శాస్త్రీయ ఆలోచనలు ,పరిశీలన శక్తిని, రేకెత్తించడానికి సైన్స్




అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా రూపొందించిన సైన్స్ సంబురాలకు తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తుందని అన్నారు. నెక్కొండ మండల కన్వీనర్ బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 2002 నుండి నెక్కొండ మండలంలో 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు క్రమం తప్పకుండా సైన్స్ టాలెంట్ పోటీలు నిర్వహిస్తునామన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో తోడ్పడుతుందని,ఈ నెల 7న పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందింప చేసుకోవడానికి చెకుముకి పత్రికను అందరూ తెప్పించుకొని చదవాలని కోరారు. మండల కన్వీనర్,జిల్లా కోశాధికారి పాక శ్రీనివాస్ మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన ,పరిశీలన పరిశోధన శక్తి, ఆసక్తిని పెంపొందించుకోవడం, ఫలితాలను రాబట్టడం, మూఢనమ్మకాలు శాస్త్రీయ భావనలను తొలగించుకోవడం కోసం జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని అన్నారు. సమాజంలో నేడు పేరుకపోయినటువంటి మూఢనమ్మకాలను పారద్రోలడానికి జన విజ్ఞాన వేదిక కంకణం కట్టుకొని నిబద్ధతతో పని చేస్తున్నదని తెలిపారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న , జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12 13 14 తేదీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో 8,9,10 వ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొని పరీక్ష రాయవలసి ఉంటుందన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులందరికీ కూడా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే పాక శ్రీనివాస్ 9491820895 నెంబర్ లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ సిఆర్పిలు రమేష్ శ్రీనివాసచారి కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి పాల్గొన్నారు.

# 42 శాతం బీసీల రిజర్వేషన్‌పై తాసిల్దార్‌కి వినతి పత్రం

**● బహుజన రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొండా శ్రీశైలం**

**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బీసీలకు 42% విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుకై తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలని నెక్కొండ తహసిల్దార్ కు విజ్ఞాపన పత్రం ఇచ్చిన, బహుజన రాజ్యాధికార సమితి, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ కమిటీ,కొండా శ్రీశైలంబహుజన రాజ్యాధికార సమితి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బీసీ 42% రిజర్వేషన్ సాధన సమితి నెక్కొండ, మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బొమ్మెర బోయిన రమేష్ నెక్కొండ మండల బహుజనరాజ్యాధికార సమితి ఇంచార్జ్ ఆధ్వర్యంలో పొడిశెట్టి సత్యంసహకారం తో జరిగిన, కార్యక్రమంలో బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కో అడినేటర్ ముంజాల రాజేందర్ గౌడ్ ఆదేశాల మేరకు బీసీ 42% రిజర్వేషన్ సాధన సమితి జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్,బీసీ ఎస్ సి,ఎస్ టీ, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు,గౌడ సంఘాల సమన్వయ చైర్మన్ బాలరాజు గౌడ్,ఆదేశాల మేరకు నెక్కొండ మండల తహసిల్దార్ కార్యాలయంలో 42% రిజర్వేషన్ అమలు చేయాలని విజ్ఞపన పత్రం ఇవ్వాడం జరిగింది,ఈ కార్యక్రమం లో



బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి పాల్గొన్నరు.ఈ విజ్ఞపన పత్రం లో రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు మరియు నాలుగు ద్వారా మార్చి 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ ఆమోదించింది.ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన, తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాము, రాబోయే శితకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము,42% రిజర్వేషన్లో ఉప పవర్గీకరణ చేయాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి, కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలానే ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం 40 కోట్లు ఖర్చు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని, మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము,రాష్ట్రంలో అన్ని నామినేట్ పోస్టులు, కమిషన్లు,బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్ సి, ఎస్ టీ, కు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో కొండా శ్రీశైలం, రామగిరి యాదగిరి స్వామి, పొడిశెట్టి సత్యం, బొమ్మెర బోయి న రమేష్, కోలా వెంకన్న, కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి.. రేవంత్ రేడ్డి కళ్లు తెరిపించూ!



**కొండపైన పెరిగిన అధికారుల దోపిడి,పత్తాలేని ఈవో**

**ఏసీబీకి చిక్కిన ఈఈపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి**

**ఇష్టారాజ్యంగా టెండరుదారుల వ్యవహారం**

**కొండపైన షాపులను వేలం వేయాల్సిందే**

**బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి.. సీఎం రేవంత్రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు తెరిపించి దేవస్థానాన్ని కాపాడండీ అంటూ బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య వేడుకున్నారు. కొండపైన మూడు నెలల కాలంలోనే ముగ్గురు ఈవోలు మారడం.. ఇంచార్జి ఈవో అందుబాటులో ఉండకపోవడంతో కొండపైన దోపిడి పెరిగిందని ఆవేదన చెందారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)రూ.1300 కోట్లతో స్వామివారి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దితే, కాంగ్రెస్ పాలనలో ఆలయం పూర్తిగా దోపిడికి గురవుతుందన్నారు. కేసీఆర్ ఆలోచనకు బిన్నంగా కొండపైన వ్యవహారం కొనసాగుతుందన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల రూ.1.90 లక్షల లంచాన్ని తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కిన దేవస్థాన ఈఈ వూడేపు రామారావుపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని తెలిపారు. కొండపైన జరిగే ప్రతి కాంట్రాక్టులో ఆలయ అధికారులకు దక్షిణ ముట్టజెప్పకుంటే బిల్లులు మంజూరయ్యే పరిస్థితి లేదన్నారు. టెండరుదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అడ్డగోలుగా ధరలు పెంచి భక్తులను హింసిస్తున్నారని తెలిపారు.దేవస్థాన కార్యనిర్వహణాధికారి,డీఈవో అందుబాటులో లేకపోవడంతోపాటు కిందిస్థాయి అధికారులు తమకుతోచిన విధంగా పనులు సాగించడంతో కొండపైకి భక్తులు రావాలంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు.దేవస్థాన రూల్స్ ప్రకారం వసూళ్లు చేయాల్సిన టెండరుదారులు 100/-రూపాయలకు ఒక్క కొబ్బరికాయలను విక్రయించడం దారుణమన్నారు.కొబ్బరికాయ కొట్టే ప్రాంతంలో భక్తుల వద్ద బలవంతంగా డబ్బులు వసూళ్లు చేస్తుంటే అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కొండపైన టెండర్ వేయాల్సిన స్వామి, అమ్మవార్ల వస్త్రాల విక్రయశాల స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదేశాలతో తిరిగి వారికి అప్పగించి, ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. ఏసీబీకి చిక్కిన ఈఈపై నిష్పక్షపాతంగా విచారణ జరుపాలి.ఇటీవల ప్రసాద విక్రయశాలలోని యంత్రాలకు సంబంధించిన గుత్తేదారుడి వద్ద నుంచి రూ.1.90 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ దేవస్థాన ఈఈ రామారావుపై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అన్నారు. వందల ఎకరాలు భూములు, రూ. కోట్ల విలువ చేసే విల్లాస్ ప్లాట్లు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఆయనకు ఉన్న ఆస్తులు ఎలా వచ్చాయో ఏసీబీ విచారణ చేపట్టాలన్నారు.ఆయనతో పాటు దేవస్థానంలో ఎంతో మంది ఏఈవోలకు సైతం విలువైన భూములు,ఆస్తులున్నాయంటూ పట్టణంలో చర్చ జరుగుతుందని, వీరిపైన సైతం ఏసీబీ దాడులు జరిపి విచారణ చేపట్టాలన్నారు.

## చేవెళ్ల ప్రమాదంపై చల్లా నర్సింహారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి**






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్3:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఇటీవల చోటుచేసుకున్న ఘోర బస్సు రోడ్డు ప్రమాద ఘటనపై రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆయన పేర్కొన్నారు.టిప్పర్ లో ఉన్న కంకర బస్సు ప్రయాణికులపై పడటంతో 21 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని, ఈ ఘటన తనను కలిచివేసిందని నర్సింహారెడ్డి తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం

- అక్రమ మట్టి రవాణా అడ్డుకోవాలి
- తహశీల్దార్‌ను కోరిన బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు
- గుట్ట మట్టి అక్రమ రవాణాపై అధికారుల జోక్యం కోరుతూ ఫిర్యాదు
- పర్యావరణానికి హానిపై ఆవేదన



**తొలి అక్షరం/ఏనుకూరు,నవంబర్3:** గ్రామ శివారులో గల గుట్ట మట్టిని అక్రమంగా తరలించడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏనుకూరు మండలం గార్ల ఒడ్డు గ్రామం పరిధిలోని పంచాయతీ పరిధిలో కొందరు వ్యక్తులు అనుమతులు లేకుండా గత ఇరవై రోజులుగా జేసీబీలు,టిప్పర్ల సాయంతో మట్టిని తవ్వి తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ అక్రమ తవ్వకాల కారణంగా గుట్ట పూర్తిగా దెబ్బతిని, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.ఈ కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.అధికారులు తక్షణమే స్పందించి ఈ అక్రమ రవాణాను నిలిపివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో జిల్లా మాజీ దిశా కమిటీ సభ్యులు,మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్, రైతు సంఘం మాజీ కన్వీనర్ వంటి పలువురు ప్రముఖ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్

**బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నేతల ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పణ**



**తొలి అక్షరం/షాద్ నగర్,నవంబర్ 03:** బీసీ, ఎస్సీ, ఎస్టీ జాతీయ ఆధ్వర్యంలోని జేఏసీ నాయకులు ఫరూఖ్ నగర్ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్ని విభాగాల్లో అమలు చేయాలని, ఆ హక్కులను 9వ షెడ్యూల్‌లో చేర్చేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.జేఏసీ నాయకులు మాట్లాడుతూ... బీసీ వర్గాల సాధికారత కోసం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు ఇది భాగమని, బీసీలకు న్యాయపూర్వక హక్కులు, రాజ్యాంగ భద్రత కల్పించడంలో ఇది కీలకమని పేర్కొన్నారు. న్యాపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల జేఏసీ కన్వీనర్ చెన్నయ్య, అహ్మద్ పాషా, లాలయ్య ముదిరాజ్, అడ్వొకేట్ జానకమ్మ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** రామన్నపేట మండలం లోని రామన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బీరప్ప గుడి ఆవరణలో రైతుల కు కోనుగోలు సౌలభ్యం కొరకు, రైతులు ఆరు గాలం కష్టపడి పండించిన పంట ను నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రాల లో ప్రభుత్వ మద్దతు ధర పొందే లా కలెక్టర్ ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు రెండో కేంద్రాన్ని ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి మార్కెట్ యార్డు డైరెక్టర్ పెద్దగోని వెంకటేశ్,తహసీల్దార్ లాల్ బహదూర్ , ఎంపీడీవో రాములు , ప్రజా ప్రతినిధులు గొరిగే నర్సింహా,జమీరోద్దీన్, బండ శ్రీశైలం,మోటే లక్ష్మయ్య, జీ పీవో కొమ్ము నర్సింహా,మండలసమాఖ్య అధ్యక్షురాలు మౌనిక, కార్యదర్శి స్వప్న, వి. ఓ అద్యక్షురాళ్ళు భాగ్యమ్మ, రాజీక, లత,, భవానీ, వి. ఓ. ఎలు, మంజుల, బి. అనిత, యం. అనితా, భారతి, జయమ్మ, ఎ. పి. యం జాని, సి. సి లు నర్సింహా, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు,

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- చేవెళ్ల ఘటనపై షాద్ నగర్ ఎమ్మెల్యే స్పందన



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మందికి పైగా దుర్మరణం పాలైన ఘటనపై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు శంకర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సంఘటన జరగడం బాధాకరమని అనేకమంది పేదలు బస్సుల్లో ప్రయాణిస్తారని టిప్పర్ ఢీకొనడం ద్వారా బస్సులో ప్రయాణిస్తున్న నిరుపేదలు చనిపోయారని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు.

# భారత మహిళా శక్తికి ప్రపంచ వేదిక

- వన్డే ప్రపంచకప్ విజయం క్రీడా చరిత్రలో సువర్ణాధ్యాయం
- కాంగ్రెస్ సీనియర్ నేత మేడా ధర్మారావు అభినందనలు



**తొలి అక్షరం/ఏన్కూర్ నవంబర్ 3:** భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌ను కైవసం చేసుకొని భారత క్రీడా చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీటీసీ,రైతు నాయకుడు మేడా ధర్మారావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేడా ధర్మారావు మాట్లాడుతూ.... మహిళలు క్రీడారంగంలో చూపుతున్న ప్రతిభ దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.ఈ విజయం భారత మహిళా శక్తి స్ఫూర్తిని ప్రపంచానికి చాటిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమి ఎదురైనా ధైర్యంగా చివరి దాకా పోరాడి చరిత్ర సృష్టించిందని ఆయన కొనియాడారు.సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై రికార్డు రన్స్ ఛేదన చేసి విజయం సాధించడమే కాకుండా, ఫైనల్లో దక్షిణాఫ్రికాపై సమిష్టిగా రాణించి ఘన విజయం సాధించడం దేశ ప్రజలకు గర్వకారణమని మేడా ధర్మారావు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే అంతర్జాతీయ వేదికపై భారత జెండాను ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ, జట్టు కోచ్, మేనేజ్‌మెంట్, సపోర్ట్ స్టాఫ్ అందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# బస్సు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

- మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా - బాధితులకు అన్ని విధాల అండగా ప్రభుత్వం
- ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణ స్పందన
- మెజిస్టీరియల్ విచారణకు ఆదేశాలు - రంగారెడ్డి కలెక్టర్, మంత్రుల పర్యవేక్షణ







**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన బాధితులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. క్షతగాత్రులను ఆరాతీశి, వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...ఇది ఒక దురదృష్టకరమైన ఘటన. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. బాధితులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది. గాయపడిన వారికి అత్యుత్తమ వైద్యం అందించబడుతోంది. మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తాంమని తెలిపారు.అలాగే ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారని చెప్పారు.సీఎం వెంటనే మంత్రులు, అధికారులను అప్రమత్తం చేసి, ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని పరిశీలించాలంటూ ఆదేశించారు. బాధితులకు మెరుగైన చికిత్స, అవసరమైన సహాయ చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారు" అని తెలిపారు.సీఎస్, డీజీపీతో పాటు మొత్తం యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. నాతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కూడా ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. ప్రమాదానికి గల కారణాలను కనుగొనడానికి మెజిస్ట్రియల్ విచారణను ఆదేశించాము. అదనంగా శాఖాపరమైన విచారణ కూడా ప్రారంభమైందని వివరించారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కూడా ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వైద్య సదుపాయాలను పరిశీలించారు.

# ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు కార్డుల కోసం ఐక్య పోరాటం

**- ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),నవంబర్3:** ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇచ్చేవరకు సంఘటితంగా పోరాడదామని ఆర్ఎంపి,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామీణ వైద్యుల సంఘాలు ఎన్ని ఉన్నా, ఏది ఏమైనా ఆయా సంఘాలన్నీ ఒక తాటిపైకి వచ్చి ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేసేంతవరకు కలిసి పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో సక్రమంగా నిర్వర్తిస్తూ, ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పైన అనునిత్యం పోరాటం చేస్తానని సింగారపు భీమయ్య స్పష్టం చేశారు.

# ములుగు కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా




**తొలి అక్షరం/ములుగు నవంబర్ 03:**ములుగు కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా, నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో కోతుల బెడద ఎక్కువైందని, వాటి వల్ల పంట పొలాలు, తోటలు, చిరువ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని వెంకటేశ్వర కాలనీ కి చెందిన కొండ వెంకటేశ్వర్లు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై శుభాకాంక్షలు తెలియజేసినరుఈ కార్యక్రమంలో గుణగంటి వెంకన్న,అబ్బగోని రమేష్, రాజశేఖర్, గిరి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

**- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ప్రభుత్వ విప్ బీర్ల**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 03:** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలసి జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లోని రెహమంత్ నగర్లో ప్రతి గల్లి,వాడ తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ,ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలసి ప్రచారం నిర్వహించారు.

# నవగ్రహ ప్రతిష్టాపన కోసం ఆలయానికి విరాళం

**తొలి అక్షరం/గణపురం:** ఈ నెల 14 15 16 తేదీలో జరగనున్న ప్రతిష్టాపన మహోత్సవం ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసాన్ని పునరుష్కరించుకొని గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ కుంభాభిషేకం స్థానిక గణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు గోరంటల లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం వారి కోడలు గోరంటల జ్యోతి పూర్ణచందర్ గుప్త దంపతులు గారు 10116 రూ ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి నగదుగా ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున గౌడు ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాలభద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ గోరంటల రాజన్న గుప్త గారు పాల్గొన్నారు







# 42% బిసి రిజర్వేషన్స్ కై ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేత.

### బీసీ రిజర్వేషన్స్ పార్లమెంట్లో చట్టం చేసి 9 వ షెడ్యూల్ చేర్చి రక్షణ కల్పించాలి.

### 42% బిసి రిజర్వేషన్ సాధన సమితి: నాయకులు బందెల అశోక్



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 3:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలకు స్థానిక ఎన్నికల్లో మరియు విద్యా,ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్స్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని రామన్నపేట మండల ఎమ్మార్వో లాల్ బహదూర్ కి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 న విద్యా,ఉద్యోగాలు సంస్థల్లో42% శాతం పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లులు ఆమోదం పొందిన తర్వాత కేంద్రాన్ని పంపబడి ఏడు నెలలు కావస్తున్న ఇంకా 9%ష్ట్ర% షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి, బిల్లును వెంటనే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లులను 9వ షెడ్యూల్లో తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సాధన సమితి నాయకులు బందెల అశోక్ తెలియజేశారు. 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ జస్టిస్ ఈశ్వరయ్య, డాక్టర్ విశారదన్ మహారాజ్, బాలగోని బాలరాజ్ గౌడ్ పిలుపుమేరకు రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనటువంటి పోషబోయిన మల్లేష్ యాదవ్ , అదేవిధంగా నల్ల నరేందర్, మహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని వెంటనే బీసీలకు రాజ్యాంగబద్ధంగా వారి జనాభా ప్రకారం రిజర్వేషన్స్ కల్పించాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి పార్టీపై యుద్ధం చేసి రాబోయే పార్లమెంట్ సీతాకాల సీత సమావేశాల్లో 42% రిజర్వేషన్స్42% రిజర్వేషన్స్ ఉప వర్గీకరణ చేయాలని అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9,200 కోట్లల్లో కేవలం 2,068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలియజేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్య ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం 40 వేల కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేయాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బిజెపిపై యుద్ధం చేసి పార్లమెంట్లో చట్టం చేసి నంది పార్లమెంట్లో చట్టం చేసి 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని తెలియజేశారు. సామాజిక న్యాయాన్ని,రాజ్యాంగ హక్కులను బీసీ ఎస్సీ ఎస్టీ లందరికీ అన్ని అవకాశాల్లో రాజ్యాంగబద్ధంగా జనాభా తగ్గట్టుగా నామినేటెడ్ పోస్టులు కమిషన్లు,బోర్డులు సలహా మండలి లో 90% గా ఉన్నటువంటి ప్రజలకు మాకు కచ్చితంగా సామాజిక న్యాయం సమాన అవకాశాలు కల్పించాలని మండల ఎమ్మార్వో కి తెలియజేశారు. మేడి మల్లేష్ , అనంత చారి, మాజీ సర్పంచ్ సుదర్శన్ నేత జీనుక గోవర్ధన్ సైదులు యాదవ్ , శివరాత్రి సాంబయ్య, భగవంత శాలివాహన , దశరథ చారి , సైదులు యాదవ్ , జంగిలి మల్లేష్ యాదవ్ పెండెం రవి , అంజయ్య బందెల, బొడ్డు అశోక్, నకిరేకంటి స్వామి, నరేందర్ పాల్గొన్నారు.

---

## పడాల రాహుల్‌కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార బాధ్యతలు

### - నియామక ఉత్తర్వులు జారీ చేసిన యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి సయ్యద్ ఖాలీద్ అహ్మద్



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ నవంబర్ 3:** జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ ఖాలీద్ పలువురు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులకు, కమిటీ సభ్యులకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా అదనపు ప్రచార బాధ్యతలు కేటాయిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వీరిలో జిల్లాకు చెందిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాల రాహుల్ ఉన్నారు. ప్రచార కార్యకలాపాలను సజావుగా అమలు చేయడానికి నియమించబడిన ఈ కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రుత్వంలో, హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమన్వయంతో సమిష్టి కృషితో పనిచేయాలని ఆదేశించినారు.

---

# శీతాకాల సమావేశాల్లో బిల్లును పెట్టాలి



- విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థలలో బీసీలకు 42% కల్పించాలి

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 3:** పార్లమెంట్ శీతాకాల సమావేశంలో బీసీలకు 42 శాతం బిల్లును పెట్టాలని బహుజన రాజ్యాధికార సమితి, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, జేఏసీ కమిటీ చైర్మన్ముంజాల రాజేందర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీసీ 42% రిజర్వేషన్ సాధన సమితి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దాసరి లక్ష్మి నివాస్ మహారాజ్ డి ఎస్ పి జిల్లా ఇంచార్జ్ ఆధ్వర్యంలో తాహశీల్దార్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెంబర్ మూడు, నాలుగు ద్వారా మార్చి 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు 42% పెంచుతూ ఆమోదించింది ఈ బిల్లు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి,రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి తొమ్మిదవ షెడ్యూల్లో అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మనవి చేస్తున్నాము, రాబోయే శితకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము,42% రిజర్వేషన్లో ఉప పవర్గీకరణ చేయాలని, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలి,కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన మొదటి సంవత్సరంలో కేటాయించిన 9200 కోట్లలో కేవలం 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు అలానే ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం 40 కోట్లు ఖర్చు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము,రాష్ట్రంలో అన్ని నామినేట్ పోస్టులు, కమిషన్లు,బోర్డులు మరియు సలహా మండల్లో 90 శాతం ప్రాతినిధ్యం బీసీ, ఎస్ సి, ఎస్ టీ, కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో దాసరి లక్ష్మీనివాస్ మహారాజ్ ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు, బత్తుల కృష్ణ యాదవ్ యాదవ సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు, లింగాల వీరభద్రం గౌడ్ మోకు దెబ్బ జిల్లా అధికార ప్రతినిధి, మంగళంపల్లి రాజు మాదిగ జాగృతి జిల్లా అధ్యక్షులు, రేపల్లె నరేష్ కుమార్, రజాక సంఘం జిల్లా నాయకులు, కొడుపుకంటి శ్రీధర్ రజాక బహుజన రాజాధికార సమితి జిల్లా ఇన్చార్జి, దండం వెంకన్న, మాల కుల సంఘం జిల్లా నాయకులు బొల్లం వెంకటేష్ ఎస్సీ సెల్ యువజన నాయకులు, కారపాటి శ్రీనివాస్ మహబూబాద్ కార్మిక సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

---

## శీతల పానీయంలో పురుగుల అవశేషాలు





**తొలి అక్షరం/హన్మకొండ,నవంబర్ 3:** శీతల పానీయంలో (పల్పి ఆరెంజ్) లో పురుగు అవశేషాలు ఉన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలో పల్పి ఆరెంజ్ (మినిట్ మేడ్) 200 ఎంఎల్ కూల్ డ్రింక్ తీసుకున్నాడు. కూల్ డ్రింక్ త్రాగే సమయంలో బాటిల్లో నల్లటి రంగులో పురుగు వంటి అవశేషాలు ఉన్నట్లు గమనించాడు. ఇదేంటని షాపు యజమానిని అడగగా మాకేం తెలుసు అంటూ దాటి వేసే సమాధానాలు చెప్పినట్లు సంతోష్ తెలిపారు. ప్రతి రోజు చిన్న వయసు పిల్లలు నుండి మొదలు పెద్దల వరకు పాల్పి ఆరెంజ్ కూల్ డ్రింక్స్ తాగుతుంటారని వారు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. సంబంధిత అధికారులు స్పందించి పల్పి ఆరెంజ్ కూల్ డ్రింక్ కంపెనీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

---

# రైతులకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



- రైతులకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- షాద్‌నగర్‌లో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- ప్రైవేట్ మోసాలకు చెక్.. ప్రభుత్వ కేంద్రాలకే ధాన్యం ఇవ్వండి.అధికారులు పిలుపు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం

**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వర్షాకాల ప్రభావంతో పంట నాణ్యతలో కొంత తేడా వచ్చినా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు.సోమవారం ఫరూక్‌నగర్ మండలంలో పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే శంకర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ...రైతుల కష్టాన్ని ప్రభుత్వం అర్థం చేసుకుంటోంది. ప్రతి గింజ రైతుల చేతుల నుండి కొనుగోలు చేస్తాం.అధికారులు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్‌చైర్మన్ బాబర్ ఖాన్ మాట్లాడుతూ....రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం. పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందేలా మార్క్‌ఫెడ్ ద్వారా చర్యలు చేపట్టాం. రైతులు ధైర్యంగా కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గంలో ఈ సీజన్‌లో సుమారు 37 వేల మెట్రిక్ టన్నుల వరి, 14 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పండించబడింది. రైతులు పంటను కొంత ఆరబెట్టి నాణ్యతతో తీసుకురాగలిగితే గిట్టుబాటు ధరలు వస్తాయి. ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.పీఏసీసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్ మాట్లాడుతూ...వర్షాల ప్రభావంతో ధాన్యంలో పచ్చదనం, నలుపు రంగు సమస్యలు ఎదురవుతున్నా రైతులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో కొనుగోలు చేపట్టాలని అధికారులను కోరారు. మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, డైరెక్టర్లు కరుణాకర్, భరత్ లహెూటీ, తిరుపతి రెడ్డి, క్యా సెట్ శ్రీనివాస్, పాండురంగారెడ్డి, రైతు నాయకులు పాల్గొన్నారు.

---

## చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరం..



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 03:** చేవేళ్ల మీర్జాగూడ వద్ద బస్సు రోడ్డు ప్రమాద ఘటన దురదృష్టకరం, ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం చాలా బాధాకరం అని సామాజిక కార్యకర్త మరియు రంగా రెడ్డి జిల్లా యువజన సంఘం కోశాధికారి నీల రవీందర్ అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్తిస్తున్నట్లు నీల రవీందర్ పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.